## విద్యార్థులకు కథల పోటీలు

మల్కాజిగిరి,ఫిబ్రవరి07(ప్రజా కలం ప్రతినిధి)

తార్నాక నారాయణ పాఠశాలలో విద్యార్థులకు కథల పోటీలను



నిర్వహించారు.కథల పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నారాయణ పాఠశాల జిఎం గోపాల్ రెడ్డి,ఏజిఎం బాల పరమేశ్వరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలల్లో సాహిత్య అభిరుచి పెంపొందించి,తద్వారా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయాలనే ఉద్దేశంతో కథల పోటీలు నిర్వహించామని తెలిపారు. విద్యార్థులకు కథల పోటీలు నిర్వహించడం వల్ల వారి సృజనాత్మకత,వక్తృత్వ నైపుణ్యాలు పెరుగుతాయన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పర్వీన్,ఈ -కిడ్జ్. కో-ఆర్డినేటర్ నూర్,ఈ కిడ్జ్ వీపీ షాహీన్,ఏవో మహేందర్, పాఠశాల సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మహిళా పోలీసులు..

### - మతిస్థిమితం లేని వృద్ధురాలికి బట్టలు, ఆహారం అందజేత



ఎల్లారెడ్డి ఫిబ్రవరి 7 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలో ఓ మతిస్థిమితం లేని మహిళకు బట్టలు, ఆహారం అందించడమే గాక ఆస్పత్రికి తరలించి మహిళా పోలీసులు మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లారెడ్డి పట్టణంలో శుక్రవారం మున్సిఫ్ కోర్టు పక్కన మసీదు రోడ్డులో ఓ మతిస్థిమితం లేని మహిళ కనిపించింది. ఈ సంఘటన చూసిన స్థానిక మహిళా ఏఎస్సై విజయ మరో మహిళా కానిస్టేబుల్ ఆమెకు చీర, జాకెట్ ను అందించి ఆహారం కూడా ఏర్పాటు చేశారు. అనంతరం ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోడ్డుపై వెళ్తున్న వారు ఈ సంఘటనను చూసి పోలీసుల మానవత్వాన్ని ప్రశంసించారు.



## డ్రోన్ల ద్వారా షాంపిల్ల పంపిణీ

**తుర్కపల్లి, ఫిబ్రవరి 07(ప్రజా కలం ప్రతినిధి)**

తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో డాక్టర్ రుచిర ఆధ్వర్యంలో డ్రోన్ ద్వారా టీబీ షాంపిల్లను ఎయిమ్స్ బీబీనగర్ హాస్పిటల్కు పంపించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దయామని, ఏఎన్ఎం సంధ్యారాణి, ఆశ కార్యకర్తలు మంగ, అంబికా, బుజ్జి సుజాత, జ్యోతి, లతా, అంగన్వాడీ ఆయమ్మ మాధవి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు

## తల్లి మరణించడంతో అనాధగా ఉన్న చిన్నారులను ప్రభుత్వం ఆదుకోవాలి



ప్రజాకలం ప్రతినిధి సంగారెడ్డి ఫిబ్రవరి 07 వట్టపల్లి మండల పరిధిలోని కేరూర్ గ్రామంలో విషాదం నెలకొంది తల్లి మరణించడం తో ఇద్దరుఅక్కాచెల్లెళ్లు అనాధలు అయ్యారు.... గ్రామంలో అనాధ శవం బురగల్ల బూదెమ్మ అంత్యక్రియలు జరపడానికి ఆ శవం కి గ్రామ ట్రాక్టర్ వద్దు అని కొందరు డ్రైవర్ కు చెప్పడం తో ట్రాక్టర్ డ్రైవర్ కూడా అంత్యక్రియలకు ట్రాక్టర్ తీసుక తీసుక రాకపోవడం తో. గ్రామ మాజీ సర్పంచ్ (కుమారుడు) ప్రభాకర్ మరియు గ్రామ యువకులు తన సొంత ఖర్చులతో , స్వంత ట్రాక్టర్ లో శవం తీసుకొని అతనే నడుపుకుంటూ వచ్చి అంత్యక్రియల నిర్వహించారు తల్లి మరణించడంతో చిన్నారులను అనాధగా కాకుండా ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని పలువురు కోరారు

## ఇష్ట రాజ్యాంగ రోడ్లపై వాహనాలు నిలిపితే జర్మానాలు విధిస్తాం- ఎస్సై ఆర్ శ్రీశైలం

ప్రజాకలం ప్రతినిధి సంగారెడ్డి ఫిబ్రవరి 07 నారాయణఖేడ్ పట్టణంలో రోడ్లపై వాహనాలు ఇష్ట రాజ్యాంగ నిలుపుతే జరిమానాలు విధిస్తామని ఎస్సై ఆర్ శ్రీశైలం




చెప్పారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ పట్టణంలోని కరస్ గుత్తి రోడ్ రాయపల్లి రోడ్ రాజీవ్ చౌక్ బసవేశ్వర్ చౌక్ రాకల్ రోడ్ మంగళ పేట్ కూరగాయల మార్కెట్ రోడ్లలో వాహనదారులు రోడ్లపై నిలిపితే జరిమాణాలు విధించడం జరుగుతుందని వాహనదారులు రోడ్లపై వాహనాలను నిల్పకూడదని వ్యాపారస్తులు కూడా తమ దుకాణాల వద్ద రోడ్లపై వాహనాలు నిలిపి ఇతర వాహనాదారుల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని పోలీసు వారికి ట్రాఫిక్ విషయంలో సహకరించాలని తెలిపారు




# విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి

## సెవెన్ హిల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ వి శేషసాయి

**మల్కాజిగిరి,ఫిబ్రవరి07, (ప్రజా కలం ప్రతినిధి)**

విద్యార్థులు చిన్నతనంలోని విద్యార్థి దశ నుండే,మంచి అలవాట్లు చేసుకొని, జీవితంలో మరింత ఉన్నత స్థానంకు ఎదగాలని,విద్య, మంచి చదువుతోపాటు క్రీడా రంగలలో కూడా రాణించాలని సెవెన్ హిల్స్ హై స్కూల్ కరస్పాండెంట్ వి శేషసాయి,ప్రిన్సిపాల్ యామిని లు అన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ మల్లికార్జున నగర్ లోని ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్లే గ్రౌండ్ లో శుక్రవారం సెవెన్ హిల్స్ హై స్కూల్ యాన్యువల్ డే,స్పోర్ట్స్, గేమ్స్ డే సెలబ్రేషన్స్ 2025 కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థులకు నిర్వహించిన సాంస్కృత కార్యక్రమాలు, పాటలు, ఆటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.హై స్కూల్ విద్యార్థులకు కబడ్డీ,కోకో, ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె వెంకటయ్య, సెక్రటరీ వాసంశెట్టి శ్రీనివాస్, ట్రెజరర్ అచ్యుతరావు,స్థానిక నాయకులు బి రవి,గోపాల్ రెడ్డి,విజయ ప్రసాద్ రెడ్డి, బి అనిల్ కుమార్ లు పాల్గొని వారి చేతుల మీదుగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొం దిన విద్యార్థులకు ప్రధమ,ద్వితీయ బహుమతుల తో పాటు, సిల్డ్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా అంచలంచలుగా ఎదుగుతూ, ఎంతో మంది పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్ ను అందిస్తున్న స్కూల్ యాజమాన్యంను అభినందిం చారు.

అనంతరం విద్యార్థుల ఉత్సాహాన్ని చూసి కబడ్డీ, కోకో ఆటలో ప్రధమ, ద్వితీయ బహుమతి ని గెలుపొందిన విద్యార్థులను ఎంకరేజ్ చేస్తూ కాలనీ పెద్దలు కే విజయప్రసాద్ రెడ్డి నగదు బహుమతిని అందజేసి, భవిష్యత్ లో మంచి చదువు తో పాటు,క్రీడలలో రాణించి, ఉన్నత స్థానానికి ఎదగాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో సెవెన్ హిల్స్ హై స్కూల్ ఏఓ నాన్సి, ఉపాధ్యాయులు రాజు, ఉమా,పద్మ, కవిత,రజిని, జ్యోతి,రమా,మహాలక్ష్మి, హారిక,ప్రేమ, సునీత, ఉమాదేవి,లలిత భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దేవి హాస్పిటల్ ఆధ్వర్యంలో రుద్రారం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 7 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని దేవి హాస్పిటల్ ఆధ్వర్యంలో మండలంలోని రుద్రారం గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆస్పత్రి ఎండి మహిపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవి హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ రామచంద్ర రోగులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న125 మంది రోగులకు ఉచితంగా మందు గోలీలను పంపిణీ చేశామన్నారు. అనంతరం తమ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన దేవీ హాస్పిటల్ వైద్యులను గ్రామస్తుల అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవి హాస్పిటల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





## పాత ఇనుప సామాగ్రి షాపులో అగ్ని ప్రమాదం

### - సకాలంలో మంటలు అర్పిన అగ్నిమాపక సిబ్బంది

### - తప్పిన పెను ప్రమాదం...

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 7 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి పట్టణంలోని వైన్స్ షాప్ పక్కన గల అబ్దుల్లా కు చెందిన పాత ఇనుప సామాన్లు కొనే షాపులో, శుక్రవారం ఉదయం కాటన్ సంచులకు ప్రమాద వశాత్తుగా నిప్పంటుకుని భారీ స్థాయిలో మంటలు చెలరేగాయి. దీంతో అక్కడి నుండి దట్టమైన పొగ రావడం గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. స్క్రాప్ షాపు చుట్టూ ఇండ్లు ఉండటంతో అగ్ని మాపక సిబ్బంది రావడానికి ఏమాత్రం ఆలస్యం చేసిన ప్రమాద తీవ్రత మరింత ఎక్కువగా ఉండేదని స్థానికులు పేర్కొన్నారు.





## కాంగ్రెస్ పార్టీ నుండి వడ్డేపల్లి సస్పెండ్

ఎల్లారెడ్డి ఫిబ్రవరి 7 ప్రజా కలం ప్రతినిధి : కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినందుకు ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ జి చిన్నారెడ్డి పేరిట శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేసింది. గత కొన్ని రోజుల క్రితం ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఒక మీటింగ్ లో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పై, పార్టీ ని దుర్భషాలాడినందుకు హైకమాండ్ సస్పెన్షన్ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేసింది. ఇకపై కాంగ్రెస్ పార్టీ కి సుభాష్ రెడ్డికి ఎటువంటి సంబంధం లేదని తేల్చి చెప్పింది. ఈ సస్పెన్షన్ తక్షణమే అమలులోకి వస్తుందని ప్రకటనలో క్రమశిక్షణ సంఘం స్పష్టం చేసింది.



## ఉద్యమాలకు ఊతమిచ్చిన మాత రమాయి జయంతికి జైజైలు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 07:

గురువారం ఉదయం ఆర్మూర్ సిటీలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పలు సామాజిక సంఘాల నేతలైన అంగరి ప్రదీప్, పింజ అశోక్ అధ్యక్షతన మాత రమాయి 127వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కరైట్ ప్రముఖులు మాట్లాడుతూ తల్లీ రమాయి తన నల్గురి కన్న పిల్లల్ని సమాజానికి త్యాగం చేసిన గొప్ప త్యాగమూర్తి. ఉద్యమ నాయకురాలైన రమాయి "మహాడ్ సత్యాగ్రహం"లో దాడికి గురైన వారిని పరమర్శించారు. స్థానిక మహిళల సమ్మేళనానికి హాజరయ్యేవారు. "కాలరాం మందిర్ ఉద్యమాని"కి అన్ని రకాల సహాయం అందించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. ఉద్యమ నేత డాక్టర్ అంబేద్కర్ కు మానసిక శాంతిని కల్పించారు. ఇదేకాకుండా షాహు మహారాజ్, ప్రబోధన్కర్ ఠాక్రే మరియు అంబేద్కర్ లాంటి మహాపురుషుల మధ్య ఉద్యమ చర్చలకు ఊతం ఇచ్చిన స్పూర్తిప్రదాత రమాయి గారంటూ కొనియాడారు. ఆమె ఆదర్శాలను ప్రతి కార్యకర్త అనుసరించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఆరంభంలో రమాయి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇందులో కల్పన కదం, పరిమిత పవార్, శిల్పా పవార్, అనురాధ, పద్మిని, రాజు జాదవ్, వికాస్ పవార్, ఇత్వర్ పేట్ లింగన్న, కొక్కర భూమన్న మాదిగ, ఆర్గుల సురేష్, మమత మాలజీ, మూలనివాసి మాలజీ తదితర్లు పాల్గొన్నారు.



# కుత్బుల్లాపూర్ గ్రామానికి ఆర్టీసి బస్సు నడపాలి: భరత సింహారెడ్డి




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ గ్రామానికి ఆర్టిసి బస్సు నడపాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి అధికారులను డిమాండ్ చేశారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి కుత్బుల్లాపూర్ గ్రామంలో కుత్బుల్లాపూర్ గ్రామస్థులు ట్రాఫిక్ సమస్య వల్ల మరియు ట్రాఫిక్ సమస్యతో RTC బస్సు రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నారని సీనియర్ సిటిజన్స్ తెలపడంతో ఆయన కుత్బుల్లాపూర్ డీసీ నర్సింలు, జీడిమెట్ల డిపో మేనేజర్ ఆంజనేయులు ట్రాఫిక్ CI.శ్రీనివాస్ లతో కలిసి కుత్బుల్లాపూర్ గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కుత్బుల్లాపూర్ గ్రామానికి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ట్రాఫిక్ ఇబ్బందులతో ఆర్టీసీ బస్సు రాకపోవటం ఏమిటని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ సభ్యులు వీరారెడ్డి, పెద్ది మల్లేష్, గోపాలకృష్ణ, మురళి, శ్రీరాములు, నర్సింలు, ఉలిపి సత్తయ్య, నార్లకంటి నాగేష్, బండి బిక్షపతి, రాంరెడ్డి, నరహరి,బుచ్చి రెడ్డి, రఘుపతి రెడ్డి, నార్లకంటి దుర్గయ్య, నార్లకంటి ప్రతాప్, పెద్దింటి సాయిలు, సందీప్ గౌడ్, ప్రవీణ్, శ్రవణ్, శివ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ జర్నలిస్టు కాలనీలో శుక్రవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. వేద పండితులు నవీన్ శర్మ బృందం అత్యంత భక్తి శ్రద్ధలతో లక్ష్మీ గణపతి విగ్రహానికి ప్రాణ ప్రతిష్ట చేశారు. జర్నలిస్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు. స్థానికులు పాల్గొని లక్ష్మీ గణపతికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జర్నలిస్టు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర చారి. గోవిందరావు. సత్యనారాయణ. కృష్ణారావు, రమేష్, మల్లికార్జున్, పితాని శ్రీనివాసరావు, జగదీశ్వర్ గుప్తా, దేవేందర్ గుప్తా, రాముయాదవ్, జీతయ్య, పెంటయ్య పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్టాపన పురస్కరించుకొని స్థానికులుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల వారు పెద్ద సంఖ్యలో గణపతిని దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.





# కుత్బుల్లాపూర్ లో కొనసాగుతున్న క్రీడా పోటీలు



ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్ మీట్స్ లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి కబడ్డీ, ఖోఖో క్రీడలను ప్రారంభించారు. ఈస్పోర్ట్స్ మీట్ లో దాదాపుగా 70 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, ఖోఖోలతో పాటు పాటల పోటీలు, వ్యకృత్వ పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే.శ్రీనివాసచారీ ప్రధాన కార్యదర్శులు జి. తిరుపతిరెడ్డి, కే.నర్సిరెడ్డి కోశాధికారి కే.శ్రీకాంత్ గండిమైసమ్మ అధ్యక్షులు బి.ప్రవీణ్ కుమార్, ప్రధానకార్యదర్శి అంబదాస్, కోశాధికారి సంజయ్, బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వనజ అశోక్, జిల్లా కోశాధికారి పరశురామ్ గౌడ్, మండల వైస్ ప్రెసిడెంట్లు ఛాయాదేవి పవన్ కుమార్, మేరీ రేణుక కే శ్రీనివాస్, పర్వీన్, సుల్తానా, సారిక, మరియు మండల జాయింట్ సెక్రటరీలు సుబ్బారెడ్డి, రవి, రాజా బల్వన్త్, అరుంధతి, శకుంతల, సాయికుమార్, రాష్ట్ర బాధ్యులు ఈశ్వర్ రెడ్డి, బాలరాజు జి.యస్ రాజు, జిల్లా బాధ్యులు షబానా అఫ్రోజ్, వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.




# అంతర్జాతీయ కరాటే పోటీలలో ప్రగతి నగర్లోని ప్రగతి విద్యానికేతన్ విద్యార్థి ప్రతిభ.

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

ఏపీలోని విశాఖపట్నం కేంద్రంగా జరుగుతున్న రెండవ అంతర్జాతీయ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ హైపర్ cup–2025 లో ప్రగతినగర్ లోని ప్రగతి విద్యానికేతన్ లో 4వ తరగతి చదువుతున్న దండుగుల శశిధర్ ప్రతిభ కనబరిచాడు. అండర్–10 సంవత్సరాల విభాగంలో పోటీపడిన శశిధర్ మూడో స్థానంలో నిలిచి హౌరా అనిపించాడు. నిరుపేద వడ్డెర కులానికి చెందిన శశిధర్ కరాటే పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరచడం పట్ల తల్లిదండ్రులతో పాటు పాఠశాల యాజమాన్యం స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సెన్సి కరాటే డో నిర్వాహకులు వేణుకుమార్ మాస్టర్ శిక్షణలో గత కొన్ని రోజులుగా దండుగుల శశిధర్ శిక్షణ పొందుతున్నాడు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం



అడ్డగూడూర్ /ఫిబ్రవరి 07(ప్రజాకలం ప్రతినిధి)

అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన తుప్పతి నాగమ్మ –వీరస్వామి ల కుమారుడు ప్రముఖ యూట్యూబర్ సురేష్ మానసల వివాహం నార్కెట్ పల్లి మండలం అమ్మనబోల్ సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహానికి అడ్డగూడూరు మండలం ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు బోయపల్లి కంట్లం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దాసరి బాలరాజు, తుపతి కృష్ణమూర్తి, పరిగల కనకయ్య, దాసరి బాలకృష్ణ, డీలర్ గంగ నోముల ఉపేందర్, చుక్క యాదగిరి, తదితరులు పాల్గొన్నారు




# ఉచిత దంత వైద్య శిబిరం

అడ్డగూడూరు/ ఫిబ్రవరి 07(ప్రజాకలం ప్రతినిధి)

భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని వెల్దేవి గ్రామంలో ఉచిత దంత వైద్య శిబిరం కామినేని దంత వైద్య విజ్ఞాన సంస్థ హాస్పిటల్ వైద్య బృందం వారు ఓపీ కాగితాలను వెల్దేవి గ్రామంలో పేషెంట్లకు అందజేశారు.నల్గొండ జిల్లా నార్కెట్ పల్లి కామినేని దంత వైద్య విజ్ఞాన సంస్థ ప్రధాన లక్ష్యంగా ప్రజలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన దంత వైద్య సేవలు అందించడమే కామినేని దంత వైద్య విజ్ఞాన సంస్థ యొక్క మల్టీ స్పెషాలిటీ దంత వైద్య ఆసుపత్రి యందు అత్యాధునికమైన పరికరములతో అనుభవిజ్ఞులైన వైద్య నిపులిచే అందించు దంత వైద్య బృందం మాట్లాడుతూ.. 8వ తేదీ శనివారం రోజు నార్కెట్ పల్లి లో పళ్ళ అన్ని సమస్యలకు ఉచితంగా చూడబడినని అన్నారు.పిప్పి పళ్ళకు సిమెంటు సిల్వర్ తో నింపుట పిప్పి తో పూర్తిగా పాడైన పళ్ళను తీసివేయకుండా రూట్ కెనాల్ ట్రీట్మెంట్ ఆర్ సి టి ద్వారా శిక్ష చేయుట చిగుళ్ళు వాపు రావటం మరియు రక్తం కారటం పళ్ళ మీద మచ్చలు,గార వంటి సమస్యలకు క్లీనింగ్ మరియు శాస్త్ర చికిత్స బోన్ గ్రాఫ్టింగ్ చికిత్స చేయుట ఫ్లోరైడ్ నీళ్ల ద్వారా వచ్చే పంటి మచ్చలు కాస్మోటిక్ ట్రీట్మెంట్ ద్వారా బ్లీచింగ్ ద్వారా మరియు పింగాణి పూత ప్రోక్లిన్ వేనరింగ్ వీటి ద్వారా అందంగా సరి చేయుట వంకర మరియు ఎత్తుపళ్ళకు క్లిప్పులు ద్వారా అందంగా సరి చేయుట, ఆర్థోగ్నతిక్ ఆపరేషన్ ద్వారా వికారమైన దవడ ఎముకలను సరిచేసి ముఖ సౌందర్యం పెంచుట.పళ్ళు లేని చోట వాటి స్థానంలో కొత్త పళ్ళను ఫిక్స్ పళ్ళను అమర్చుట, పూర్తి పళ్ళు సెట్ ను తయారు చేయుట ప్రమాదమున విరిగిన దవడ ఎముకలు మరియు ముఖ ఎముకలు పళ్ళు గ్రహణ మొర్రి మరియు అంగిలి వంటి సమస్యలకు శాస్త్ర చికిత్స చేయబడును నోటి మరియు నాలుక క్యాన్సర్లకు శాస్త్రచికిత్స గుట్కా పాన్ పరాగ్ మొదలైనవి వాడు వారికి వచ్చు నోటిదంత దవడ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక సలహా మరియు చికిత్స చిన్నపిల్లల దంత సమస్యలన్నిటికీ సలహాలు చికిత్స చేయబడును అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్"ఎం అమూల్య, డాక్టర్"ఎన్ ప్రణవ్,డాక్టర్"ఎన్ తేజస్వి,డాక్టర్" సాయి నఫి,డాక్టర్"కె తేజస్విని, గ్రామస్తులు,పేషెంట్లు పాల్గొన్నారు.



# ఎం సీఎం సహాయనిధి పేదలకు గొప్పవరం ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాచుపల్లి వాసులు కేసిరెడ్డి బాల్ రెడ్డి గత కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతు నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుటకు ఆర్థిక స్థోమత లేదని తెలుసుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా బాధితుడికి శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 2,50,000/– ల సీఎం సహాయనిధి – ఎల్వోసీ ని మంజూరి చేయించారు. రూ 2,50,000/– (రెండు లక్షల యాభై వేల రూపాయలు ) CMRF - LOC మంజూరి పత్రాలను కేసి.రెడ్డి రామ్ గోపాల్ రెడ్డికు ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సీఎం సహాయనిధి రోగులకు వరం లాంటిదని తెలిపారు. వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. ఈకార్యక్రమంలో నిజాంపేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, అంజాద్, పద్మా రావు, మోహన్, NSUI నాయకులు గొంగుల నవీన్ పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

తుర్కపల్లి, ఫిబ్రవరి 07(ప్రజా కలం ప్రతినిధి)

ఉపాధిహామీ కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిలివేరు దుర్గయ్య డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ పనిమీద ఆధారపడి జీవిస్తున్న కూలీలకు సకాలంలో బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వ అధికారులు వెంటనే చర్య చూపి సకాలంలో పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. కూలిలకిస్తున్న 600కూలి నుంచి 700 రూపాయలు పెంచాలని, పురుషులతో సమానంగా మహిళలకు కూడా వేతనాలు చెల్లించాలని కోరారు. గతంలో జరిగిన ఉపాధి హామీలో అవకతవకలపై విచారణ చేపట్టి అవినీతి సొమ్మును రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని గ్రామాల్లో ఉపాధిహామీలో పనిచేయని వారికి కూడా జాబ్ కార్డులు ఇస్తున్నారని, ఉపాధి హామీ పథకాన్ని దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.



# పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ ఎస్ఆర్ నాయక్ నగర్ లోని పెద్దమ్మ పోచమ్మ ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ సభ్యుల ఆహ్వాన ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారం భించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...నియోజకవర్గ ప్రజలు ఎల్లపుడు ఆయురారోగ్యాలతో మరియు సుఖ:సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు తెలిపారు. దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బొబ్బా రంగారావు మాజీ కౌన్సిలర్, గోపాల్ రెడ్డి, ప్రసాద్, చారి, సీతారామ్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, హరికిరణ్ పటేల్, భాస్కర్ రెడ్డి, నర్సింహ్మారెడ్డి, కరణ్ , చారి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి పాల్గొన్నారు.



# ఉత్సవ కమిటీ ఎన్నిక



తుర్కపల్లి, ఫిబ్రవరి 07(ప్రజా కలం ప్రతినిధి)

తుర్కపల్లి మండలం శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీని ఆలేరు నియోజకవర్గ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా భూక్య రాజారాం నాయక్, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు దూప్సింగు నాయక్ ,ఉపాధ్యక్షులుగా బానోతు బిచ్చు నాయక్, గుగులోతు హనుమంతు నాయక్, కార్యదర్శిగా మాలోతు శ్రీను నాయక్ ,లకావత్ మాన్సింగ్ నాయక్ ,సహాయ కార్యదర్శిగా ధరావత్ సురేష్ నాయక్ ,బానోతు శ్రీను నాయక్, ప్రచార కార్యదర్శిగా బానోతు శివా నాయక్ ,గుగులోతు బద్దు నాయక్, సోషల్ మీడియా ప్రచారకులుగా బానోతు వినోద్ నాయక్, గుగులోతు శ్రీకాంత్ నాయక్ లను ఎన్నుకున్నారు.

కార్యవర్గ సభ్యులుగా సురేందర్ నాయక్, రాములు నాయక్, మోహన్ బాబు నాయక్, రమేష్ నాయక్, గుగులోతు చందర్ నాయక్ ,భాస్కర్ నాయక్, బిక్షపతి నాయక్, దేవా నాయక్ ,లచ్చి రామ్ నాయక్, హట్టు నాయక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## శ్రీనిధి రుణ వాయిదాలను ఇక నుంచి పీ ఓ ఎస్ మిషన్ ద్వారానే చెల్లించాలి

### - సెర్ప్ ఏ పి డి మురళీ కృష్ణ

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 7, ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు గ్రామ సంఘాల ద్వారా తీసుకున్న స్త్రీ నిధి రుణాలు వాయిదాల ప్రకారం ఇక నుంచి పి ఓ ఎస్ మిషన్ ల ద్వారా చెల్లించాలని సెర్ఫ్ ఏపిడి మురళీ కృష్ణ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి ఐకెపి కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని కళ్యాణి, అల్మాజీపూర్, బ్రహ్మణపల్లి గ్రామ సంఘాలకు మంజూరైన పి ఓ ఎస్ (పాయింట్ ఆఫ్ సెల్) మిషన్లను, ఐకెపి ఏపిఎం ప్రసన్న రాణి తో కలిసి మూడు సంఘాల అధ్యక్షులకు అందజేశారు. పిదప ఎపిడి మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులు స్త్రీ నిది ద్వారా 20 లక్షలకు పైగా తీసుకున్న రుణాలను సక్రమంగా వాయిదాల ప్రకారం సర్వీస్ పాయింట్ ల ద్వారా చెల్లించేవారని, ఇందుకు గాను వారు కొంత చార్జి తీసుకునేవారు. అలాంటి సంఘ సభ్యుల సౌకర్యార్థం ఋణ వాయిదాలు చెల్లించడానికి పిఓఎస్ మిషన్ ద్వారా ఎలాంటి చార్జి రుసుము తీసుకోకుండా ఫ్రీగా రుణ వాయిదాలు తీసుకుని రసీదు ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. స్త్రీ నిధి రుణాలు తీసుకున్న మహిళా సంఘాల సభ్యులు వాయిదాల ప్రకారం పూర్తిగా చెల్లించి సంఘ అభివృద్ధికి సహకరించి, తిరిగి రుణాలు పొందడానికి అర్హత సాధించాలని తెలిపారు. అనంతరం సెర్ఫ్ ఆర్ ఎం కిరణ్ పి ఓ ఎస్ మిషన్ ను ఏవిధంగా ఉపయోగించాలి అనే విషయాన్ని వారికి అర్థమయ్యే విధంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సేర్ఫ్ ఎపిడి మురళీ కృష్ణ, ఆర్ ఎం కిరణ్, ఐకెపి ఏపిఎం ప్రసన్న రాణి, అకౌంటెంట్ మహేష్, సీసీలు, మహిళా సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.



## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 07:

ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లి ఆరోగ్య ఉప కేంద్రం ఆధ్వర్యంలో సోమవారము ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సిబ్బంది ప్రజలకు సీజనల్ వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెచ్ ఈ ఓ రవి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని.. ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడేగా పాటించాలన్నారు. ఇంటి పరిసరాలలో కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ డబ్బాలు, పాత కుండలు, పనికిరాని వస్తువులను ఉంచుకోరాదని.. దానిలో వర్షపు నీరు పడి దోమల లార్వా వృద్ధి చెంది డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా, ఫైలేరియా వంటి వ్యాధులు ప్రభలుతాయని అన్నారు. దోమ పుట్టుక గురించి, దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి దోమల నివారణ గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, శ్యామల ఆశా కార్యకర్తలు మమత నవ్య తదితరులు పాల్గొన్నారు.



## డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు సంవత్సరం పొడిగింపు

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) ఫిబ్రవరి 07:

తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ద్వారా పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సేవలు అందించడానికి ఏర్పాటు చేసిన డిఫెన్స్ కౌన్సిల్ న్యాయవాదులకు ఒక సంవత్సరం పొడిగిస్తూ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవ సంస్థ చైర్మన్ సునీత కుంచాల డిఫెన్స్ కౌన్సిల్ రాజ్కుమార్ సుబేదార్, ఉదయ్ కృష్ణ, శుభం, ప్రమోద్ లకు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ పేదలకు ఈ వ్యవస్థ ద్వారా ముందు ముందు ఇంకా ప్రతిష్టంగా సేవలను అందిస్తూ పేదవారికి న్యాయ సహాయమును చట్టబద్ధంగా సాయపడాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి పద్మావతి పాల్గొన్నారు.








ఇటీవల ఏసీబీకి చిక్కిన ఎస్సై సుధాకర్

# వామ్మో ఆ పోలీస్ స్టేషన్ మాకొద్దు బాబు

### - ఆ స్టేషన్ కి వెళ్లాలంటే జంకుతున్న ఎస్సైలు
### - వరుస ఏసీబీ దాడులతో హాట్ టాపిక్ గా మారిన లింగంపేట ఠాణా
### - నెలరోజుల వ్యవధిలో ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఎస్ఐలు

**ఎల్లారెడ్డి (లింగంపేట)**
**ఫిబ్రవరి 7 ప్రజా కలం ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ పరిధిలోని లింగంపేట పోలీస్ స్టేషన్కు పోస్టింగ్ పై వెళ్లేందుకు ప్రస్తుతం ఎస్సైలు జంకుతున్నారు. దీంతో ఆ ఎస్ఐ పోస్టు ప్రస్తుతం ఖాళీగా ఉంది. కేవలం నెల రోజుల వ్యవధిలోనే ఇద్దరు ఎస్ఐలు ఏసీబీకి చిక్కడం ఈ భయానికి ప్రధాన కారణం.

క్రమశిక్షణతో ఉండాల్సిన ఖాకీలు పట్టు తప్పుతున్నారు. అక్రమార్జనే ధ్యేయంగా ఖాకి చొక్కకి మచ్చ తెచ్చే విధంగా వ్యవహరిస్తూ అప్రతిష్టను మూట కట్టుకుంటున్నారు. నెల రోజులు కూడా గడవకముందే ఒకే పోలీస్ స్టేషన్ లో ఇద్దరు ఎస్ హెచ్ వోలు ఏసీబీ అధికారులకు పట్టు పడడం హాట్ టాపిక్ గా మారింది. బాధితులు న్యాయం న్యాయం కోసం పోలీస్ శాఖను ఆశ్రయిస్తే, ఇదే అదనుగా భావించిన కొందరు అత్యాశకుపోయి అడ్డదారులు తొక్కుతున్నారు.

ఒకే పోలీస్ స్టేషన్ లో ఎస్ హెచ్ ఓ లుగా విధులు నిర్వహిస్తున్న అధికారులే ఏసీబీ అధికారులకు పట్టుబడడం, ఇప్పుడు ఆ పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ పోస్ట్ ఖాళీ అయ్యింది. దీంతో అక్కడ విధులు నిర్వహించేందుకు రావాలంటేనే ఎస్ఐలు హడలెత్తిపోతున్నారనే చర్చ అటూ పోలీస్ శాఖలో ఇటు ప్రజలల్లో జరుగుతోంది

**ఆ ఠాణా పై వరుస ఏసీబీ దాడులు...**

ప్రజలకు సేవ చేయాల్సిన రక్షకులే బక్షకులుగా అవతరం ఎత్తుతున్నారు. ప్రజలు అన్యాయం జరిగిందని పోలీస్ స్టేషన్ కి వెళ్తే న్యాయం జరుగుతుందనుకుంటే, అదే ప్రజల దగ్గర రాబందుల్లా పీక్క తింటూ వసూళ్లకు పాల్పడుతున్న కొందరు పోలీస్ అధికారులకు ఏసీబీ దాడులు వణుకు పుట్టించాయి. ఈ పరిస్థితుల్లో అన్యాయానికి గురైన బాధితులు నిర్భయంగా ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి లంచగొండి అధికారులను పట్టిస్తున్నారు. ఇప్పుడు ఈ పోలీస్ స్టేషన్ పేరు చెబితే చాలు వామ్మో అంటూ భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహించేందుకు సైతం ఎవరు ముందుకు రావట్లేదనే ప్రచారం జోరందుకుంది. లింగంపేట మండలంలోని పోలీస్ స్టేషన్ లో గడిచిన 70 రోజుల వ్యవధిలో ఇద్దరు ఎస్ఐలు ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్న విషయం తెలిసిందే. గత సంవత్సరం నవంబర్ మాసంలో స్టేషన్ బెయిల్ కోసం రూ,10వేలు లంచం తీసుకుంటుండగా.. ఎస్ఐ అరుణ్, రైటర్ రామస్వామి లను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మరో ఎస్ఐ సుధాకర్ బాధితుల నుంచి రూ, 12,500 రూపాయల లంచం తీసుకుంటుండగా ఏసీబీకి చిక్కాడు. ఇప్పుడు ఈ ఠణా లో ఎస్సైగా విధులు నిర్వహించేందుకు ఎటువంటి అధికారి వస్తాడో వేచి చూడాలి.

**ఈ ఘటనలతో ప్రజలకు మరింత చేరువయిన ఏసీబీ...**

లింగంపేట పోలీస్స్టేషన్లో గల అవినీతి ఖాకీలను పట్టుకొని శిక్షించిన ఏసీబీ ప్రస్తుతం ప్రజలకు మరింత చేరువైందని చెప్పవచ్చు. ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే వివిధ మాధ్యమాలలో ధైర్యంగా కంప్లైంట్ చేయాలంటూ టోల్ ఫ్రీ 1064 నంబర్లతో సహా మొబైల్ నెంబర్లను వాట్సాప్ గ్రూపు లలో పెడుతూ మరింత చేరువ అవుతున్నారు.



## రైల్వే స్టేషన్లో ట్రైన్లలో దొంగతనాలకు నివారణ చర్యలు చేపట్టాలి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి)ఫిబ్రవరి 07:

ప్రయాణికులు క్షేమంగా గమ్యానికి చేరుకునేలా చూడాలి రైల్వే సిబ్బందికి సూచించిన రైల్వే డిఎస్పి శ్రీనివాస్ రావు, నిజామాబాద్ రైల్వే స్టేషన్ లో ట్రైన్లలో దొంగతనాలను జరగకుండా చూడాలని, దొంగతనాల నివారణకు రైల్వే పోలీసులు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని హైదరాబాద్ రైల్వే డి.ఎస్.పి శ్రీనివాస్ రావు సూచించారు. ఈ మేరకు శుక్రవారం నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్లో వార్షిక తనిఖీ లో భాగంగా రైల్వే డి ఎస్పి కె. శ్రీనివాస్ రావు హైదరాబాద్, ఏ.శ్రీనివాస్ సి.ఐ హైదరాబాద్ నిజామాబాదు రైల్వే పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది తో మాట్లాడి ట్రైన్లలో దొంగ తనాలు జరగ కుండా ప్రయాణికులు క్షేమంగా గమ్యానికి చేరుకునేలా చూడాలని సిబ్బందికి ఆదేశించారు. ఎప్పటికప్పుడు రైల్వే స్టేషన్ లో నిఘా ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ రైల్వే పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరు హాజరయ్యారు.









## ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలి

### ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**భూదాన్ పోచంపల్లి జనవరి 07,(ప్రజా కలం ప్రతినిధి)**

ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలు సద్వినియోగం చేసుకునేలా అధికారులు చొరవ తీసుకోవాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శుక్రవారం ఆయన అకస్మికంగా సందర్శించి పరిశీలించారు ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలు ఎలా జరుగుతున్నాయని మండల వైద్యాధికారిని శ్రీవారిని అడిగి రోగులను ప్రైవేటు ఆశ్రయించకుండా అధికారులు వారికి కల్పించాలని అన్నారు. రోగులతో ఫోన్లో మాట్లాడి సేవలను అడిగి తెలుసుకున్నారు మూడు రోజులుగా సమాచారం లేకుండా విధులకు రాకుండా ఉన్న ల్యాబ్ టెక్నీషియన్ ను షోకాజ్ నోటీసులు ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. అంబులెన్స్ చర్యలు తీసుకుంటానన్నారు రోగుల పట్ల వైద్య సిబ్బంది స్నేహపూర్వకంగా మెలిగాలని సూచించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నాగేశ్వరరావు ఆర్ఐ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.


Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com